www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 12 మార్చి 2023

5

తూర్పుగోదావరి

ట్రంప్‌ను కలిసిన కడియం యువకుడు

ప్రజాశక్తి-కడియం

డోనాల్డ్ ట్రంప్ అంటే ప్రపంచ ప్రసిద్ధ నాయకుడు. బుల్లితెర వ్యాఖ్యాత నుంచి 2016లో అమెరికా అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకొన్న మేధావి. అటువంటి దిగ్గజ నేతను తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం మాధవరాయుడుపాలెం సర్పంచ్ అన్నందేవుల చంటి కుమారుడు మణీంద్ర యుఎస్ఎలో కలిశారు. ట్రిపుల్ ఆర్ సినిమా స్టార్లు కొణిదెల రామ్‌చరణ్, జూనియర్ ఎన్‌టిఆర్‌లతో కలిసి విదేశీ పర్యటనలో ఉన్న మణీంద్ర ట్రంప్‌ను కలసి ముచ్చటించారు.

మహిళలు, కార్మికులు ఏకమవ్వాలి

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ర్యాలీలో పాల్గొన్న మహిళలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

సంఘటిత ఉద్యమాలతోనే హక్కుల సాధన, సమస్యల పరిష్కారం సాధ్యమని, అన్ని రంగాల్లో మహిళా ఉద్యోగులు, కార్మికులు ఏకం కావాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం నగరంలో శ్రామిక మహిళా సమన్వయ కమిటీ, ఐద్వా, యుటిఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నేపథ్యంలో శనివారం ప్రదర్శన నిర్వహించారు. మున్సిపల్ ఆఫీసు వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి దేవీచౌక్ మీదుగా కంబాల చెరువు వద్ద గల హైటెక్ బస్టాండ్ వరకూ వందలాది మంది మహిళలు, వివిధ రంగాలకు చెందిన స్కీమ్ వర్కర్లు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి టి.తులసి, రాష్ట్ర కార్యదర్శి డి. రమాదేవి తదితర ముఖ్య నాయకులు ప్రదర్శన ముందుండి నడిపించారు. మహిళలకు రక్షణ కల్పించాలని, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలని, మహిళల సమస్యలను పరిష్కరించాలని నినదించారు. అనంతరం హైటెక్ బస్టాండ్ సమీపంలో టి.తులసి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో రమాదేవి మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం నడిచిన ఈ ప్రాంతంలో అన్ని సంఘాలు సమిష్టిగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. రంగాల వారీగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ సందర్భంగా ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించిన హత్రాస్ అత్యాచార నిందితులను సైతం కోర్టు విడిచిపెట్టిందని గుర్తు చేశారు. బిల్కిస్ బానో అత్యాచార ఘటనలో నిందితుల విడుదలను కేంద్ర ప్రభుత్వ పెద్దలు స్వాగతించడం బిజెపి వైఖరికి దర్పణం పడుతోందన్నారు. డ్వాక్రా మహిళలు, అంగన్‌వాడీలకు, స్కీమ్ వర్కర్లకు న్యాయంగా ఇవ్వాల్సిన కేటాయింపులు ఇవ్వడం లేదన్నారు. ఉపాధి పథకంలోనూ నిధుల కోత విధించారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా రంగంలో పాఠశాలల మూసివేతతో బాలికల డ్రాపౌట్స్ పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మహిళలపై హింసకు కారణమవుతున్న మద్యం, మత్తు మందుల వంటి వాటి నిర్మూలన కోసం ఉద్యమానికి ప్రణాళికలు రూపొందించబోతున్నామని తెలిపారు. మద్య నిషేధం అమలు కోసం మహిళా సంఘాలు పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి తులసి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపథ్యాన్ని వివరించారు. మహిళలు తమ హక్కుల కోసం, సమస్యల పరిష్కారం నిర్వహించిన పోరాటాలకు స్ఫూర్తి అని గుర్తు చేశారు. మహిళా దినోత్సవం పురస్కరించుకుని 15 రోజులుగా మండల, జిల్లా స్థాయిల్లో సభలు, సెమినార్లు నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం, పలు స్వచ్ఛంద సంస్థలు మహిళా దినోత్సవ నేపథ్యాన్ని పక్కదారి పట్టించేలా నిర్వహించడం శోచనీయం అన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.విజయగౌరి మాట్లాడుతూ మహిళల్లో రాజకీయ, సామాజిక, ఉద్యమ చైతన్యం ఆవశ్యకతను వివరించారు. ఎల్ఐసి యూనియన్ మహిళా విభాగం కన్వీనర్ శిరీష మాట్లాడుతూ శ్రామిక మహిళా సమన్వయ కమిటీ, ఐద్వా, యుటిఎఫ్ పిలుపుతో ప్రదర్శనలో భాగస్వాములైన వారందరినీ అభినందిస్తున్నట్టు తెలిపారు. యుటిఎఫ్ నాయకులు శ్రీమణి మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ నిర్వహణలో ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. పని ప్రదేశాలలో సౌకర్యాల లేమి, వేధింపులు మరింత అసౌకర్యాలకు గురి చేస్తున్నాయని అన్నారు. పరిస్థితుల్లో మార్పు కోసం పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు జరీనా, శ్రామిక మహిళ, ఐద్వా, యుటిఎఫ్ సంఘాల నాయకులు అనిత, సావిత్రి, జ్యోతి, హవీల, దుర్గ, నాగమణి, నాగమణి, మార్త, అనిత, భాగ్యలక్ష్మి, నాగమణి, అన్నపూర్ణ, ఖాశీం బీబీ, ఐ.వెంకట లక్ష్మి, జ్యోతి, మమత, శ్రీదేవి, రాధ, దుర్గ పాల్గొన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి వెంకటలక్ష్మి తొలుత సభికులను వేదికపైకి ఆహ్వానించారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.బేబీరాణి వందన సమర్పణ చేశారు.

సభలో పాల్గొన్న మహిళలు

టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్‌పి

పకడ్బందీగా టెన్త్, ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిల్లాలో 10వ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అమరావతి నుంచి విద్యాశాఖ ఉన్నతాధికారులు ఎస్-ఎస్‌సి, ఇంటర్‌మీడియట్ పరీక్షల నిర్వాహణా ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టరు మాధవీలత అనుబంధ శాఖల అధికారులతో కలసి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాధవీలత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు-2023 ఏప్రిల్ 3వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు నిర్వహించనున్నారని, పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 126 పరీక్ష కేంద్రాల్లో 26,129 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. అందులో బి క్యాటగిరిలో 98 కేంద్రాలు, సి క్యాటగిరిలో 28 కేంద్రాల్లో పరీక్షలు జరగనున్నాయన్నారు. ఇందులో ఎస్-ఎస్‌సి పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు, బాలురు 11,477 మంది, బాలికలు 11,255 మంది మొత్తం 22,732 మంది పాల్గొంటారన్నారు. ప్రయివేట్ విద్యార్థులు బాలురు 20,41 మంది, బాలికలు 13,56 మొత్తం 3397 మంది కాగా వెరసి మొత్తం 26,126 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పదోవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ పరీక్షలు కూడా ఏప్రిల్ 3వ తేదీ నుంచి 17వ తేదీ వరకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరగనున్నాయన్నారు.

జిల్లాలో మార్చి 15 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు 37,288 మంది విద్యార్థులు 47 కేంద్రాల్లో పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలను ఎక్కడా చిన్న పొరపాటు జరగకుండా నిర్వహించాలని, కొత్త జిల్లాలో జరుగుతున్న మొదటి పరీక్షలను విజయవంతం చేసేందుకు అధికారులంతా నిబద్ధతతో, క్రమశిక్షణతో పని చేయాలన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ జరగకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్ష హాల్లోకి ఏ విధమైన సెల్ ఫోన్‌లు తీసుకురాకుండా చూడాలని, సిబ్బంది కూడా ఎవరూ సెల్ ఫోన్ తీసుకురాకుండా చూసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకునేలా సమయానికి ఉదయం, మధ్యాహ్నం ఆర్‌టిసి బస్సులు నడపాలని, ఎండలు ఎక్కువగా ఉంటాయని, తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎఎన్ఎంలను నియమించాలని, 108 వాహనం అందుబాటులో ఉంచాలన్నారు. కేంద్రాల వద్ద తాగునీరు, తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలన్నారు.

డిఎ, పిఆర్‌సి ఎరియర్స్ విడుదల చేయాలి

ప్రజాశక్తి-నల్లజర్ల

రాష్ట్ర ప్రభుత్వం. ఉద్యోగులకు, పెన్షనరీలకు, బకాయి పడ్డ కరువు భత్యం, పిఆర్‌సి, ఏరియర్స్, విడుదల చేయాలని ఎపి విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. శనివారం నల్లజర్ల సహకార సంఘం కార్యాలయ సమావేశం మందిరంలో సంఘం అధ్యక్షులు ఐవి.సత్యం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెల్త్ కార్డులపై పూర్తిస్థాయిలో నగదు రహిత సేవలందించాలని పలు అంశాలతో తీర్మానాన్ని ప్రతిపాదించారు. అనంతరం సంఘ కార్యక్రమాల కోసం నల్లజర్లకు చెందిన నిమ్మలపూడి ప్రసాద్ దంపతులు, వారి సోదరుడు శ్రీనివాస్ చౌదరి జ్ఞాపకార్థం రూ.16 వేల విలువైన సౌండ్ సిస్టం, మైకును బహూకరించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఉన్నమట్ల వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీ సాహెబ్, కోశాధికారి ప్రభుదాసు, ఆర్గనైజింగ్ కార్యదర్శి నక్కలపూడి ప్రతాప్, ఇసి నెంబరు ఐడివి.అప్పారావు, ఏసురత్నం, సుంకర దత్తు, ఝాన్సీ రాణి, బాలయ్య, కాళీ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

సౌండ్ సిస్టమ్ బహూకరిస్తున్న ప్రసాద్

నెలాఖరుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ప్రజాశక్తి-గోకవరం

ధాన్యం కొనుగోలు కేంద్రాలు మార్చి నెలాఖరులోపు సివిల్ సప్లయ్ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభం కానున్నాయని గోకవరం మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు బదిరెడ్డి నాగ వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం గోకవరం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎంపిపి సుంకర శ్రీవల్లీ వీరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు మార్చి నెలాఖరులోపు సివిల్ సప్లయ్ శాఖ ద్వారా ప్రారంభం కానున్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఇంకా నిర్మాణ దశలో ఉండిపోవడంతో గోనె సంచులు నిల్వ చేయడానికి అనువుగా లేవని తెలిపారు. ఈ వేసవి కాలంలో భూసారాన్ని పెంచే జనుము, జీలుగ, పిల్లి పెసర విత్తనాలు ఏప్రిల్ మొదటి వారంలో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. 40 శాతం రాయితీ మీద వ్యవసాయ యంత్ర పరికరాలు, ట్రాక్టర్, కృషి ట్రాక్టర్ రొటేవేటర్, స్ప్రేయర్లను ఐదుగురు రైతులు కలిసి ఒక సంఘంగా ఏర్పడితే వారికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కెవిఎస్ఎస్ఎస్.మూర్తి, సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

210 మంది ఖైదీలకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

డాక్టర్ అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాల బందం కేంద్ర కారాగారంలో ఖైదీలకు వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు జైలు పర్యవేక్షణాధికారి యస్.రాజారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో వివిధ రుగ్మతలతో బాధపడుచున్న సుమారు 210 మందికి పైగా వైద్య సేవలందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పివి.హరినాథ్, డాక్టర్ మార్కండేయులు, డాక్టర్ శ్యామ్‌ప్రసాద్, డాక్టర్ శ్యామలరావు, డాక్టర్ గణేష్, ఇంటర్న్‌షిప్ హోమియో వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కారాగార పర్యేక్షణాధికారి అధ్యక్షత వహించారు.

వాడపల్లి ఆలయంలో కలెక్టర్ దంపతులు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వాడపల్లి శ్రీవెంకటేశ్వరస్వామిని జిల్లా కలెక్టర్ మాధవీలత దంపతులు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, అర్చకులు కలెక్టర్ దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం పూజారులు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహూకరించి ప్రసాదం అందజేశారు.

ఐఎస్‌టిఎస్‌లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-రాజానగరం

రాజానగరం ఐఎస్‌టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం క్యాప్జిమినీ సంస్థ ఆన్‌లైన్ ప్రాంగణ ఉద్యోగ నియమాలు చేపట్టారు. ఇవి మూడు ప్రక్రియలుగా జరిగిన దానిలో 13 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. దీనిలో ముగ్గురు విద్యార్థునులకు రూ.7.5 లక్షల సంవత్సర ప్యాకేజీ, పది మంది విద్యార్థులకు రూ.4.25 లక్షల సంవత్సర ప్యాకేజ్‌తో ఎంపికయ్యారు. విద్యార్థులను చైర్మన్ ఉపేందర్ రెడ్డి అభినందించి మీరంతా ఉన్నత స్థాయికి రావాలని కమ్యూనికేషన్ టెక్నికల్‌లో పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. కాలేజీలో చదివిన ప్రతి విద్యార్థికీ 100 శాతం ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. కళాశాల వైస్ చైర్మన్ కె.అనూషరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ రాజా, టిపిఒ ఎస్‌పి.రాయుడు, డీన్ ప్లేస్‌మెంట్స్ రమేష్ బాబు, ఎఒ ఇక్బాల్, విభాగాల అధిపతులు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

అక్షయ్ రామ్‌కు రూ.10 వేల సాయం

ప్రజాశక్తి- గోకవరం

చిన్నారి అక్షయ్ రామ్ వైద్యం నిమిత్తం బాబు బంధువులకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యాన శనివారం రూ.10 వేల నగదు అందజేశారు. గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రౌతు పండు, కర్రి శివరామకష్ణ మాట్లాడుతూ చిన్నారి అక్షయరామ్‌కు అంతుచిక్కని వ్యాధి రావడం చాలా బాధాకరమన్నారు. బాబుకి ఆపరేషన్ చేయించడానికి సుమారు రూ.25 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారని తెలిపారు. బాబు తల్లిదండ్రులు వైద్యం చేయించలేని పరిస్థితుల్లో వివిధ సంఘాలు, మహిళా సంఘాలు వ్యాపారులు స్పందించి సుమారు రూ.పది లక్షల పైన విరాళాలు సేకరించి బాబు తల్లిదండ్రులకు అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు దుర్గ బాబు, అల్లాడి సింహాచలం, గంధం బాబూరావు, స్వరూప్, పడాల వీరభద్రరావు, మాగాపు వెంకటరమణ, పెనుగొండ సత్యానందం, మద్దాల రామలక్ష్మణులు, శ్రీనివాస్, శ్రీనివాసరావు, కరాసు శివరామకృష్ణ సభ్యులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

జనాభా కన్నా వేగంగా

పెరిగిపోతున్నాయ్‌రా ఈ అప్పులు..!!

సత్యదేవా నర్సరీని సందర్శించిన విదేశీ బృందం

ప్రజాశక్తి-కడియం

కడియం సర్ ఆర్థర్ కాటన్ నర్సరీమెన్ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లా చంటియ్యకు చెందిన శ్రీ సత్యదేవా నర్సరీని విదేశీ ఉన్నతాధికారుల బందం శనివారం సందర్శించింది. బంగ్లాదేశ్‌కు చెందిన సెక్రటేరియట్ అధికారులకు నర్సరీ యజమానులు చంటియ్య, పెదసత్యన్నారాయణ ఘన స్వాగతం పలికారు. బంగ్లాదేశ్ మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ డిప్యూటీ సెక్రటరీ ఫిరోజ్ ఎఎల్ మమూన్, రీజనల్ కమ్యూనిటీ ప్రాజెక్టు మేనేజర్ సమూద్దీన్, బంగ్లాదేశ్ ఉద్యానవన శాఖ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ జమాలుద్దీన్, ఫ్లోరికల్చరల్ కార్యదర్శి డాక్టర్ ఫిరోజ్ ఖాన్ ఈ బందంలో ఉన్నారు. వారికి కడియం నర్సరీల ప్రాముఖ్యతను కేంద్ర ఫ్లోరికల్చర్ అధికారి ప్రొఫెసర్ డాక్టర్ టి.జానకిరామ్ వివరించారు. ఇక్కడి నర్సరీ రైతుల కృషిని వివరించారు. పెద్దగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోయినా విదేశీ మొక్కలను దిగుమతులు చేసుకుని నర్సరీ రంగంలో ఎదిగిన రైతులను బంగ్లాదేశీయులు ప్రత్యేకంగా అభినందించారు. సత్యదేవా నర్సరీలో మొక్కల ఉత్పత్తి, అమ్మకాలను గురించి అడిగి తెలుసుకున్నారు. మొక్కల గ్రేడింగ్, వాటిని అమర్చిన తీరును వారు ప్రశంసించారు. విదేశీ బృందంతో పాటు డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ అధికారులు డాక్టర్ ఇ.కరుణశ్రీ, డాక్టర్ ఎవిఒ.దొరాజీరావు తదితరులు పాల్గొన్నారు.

జానపద విజ్ఞానవేత్త నేదునూరి గంగాధరం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జానపద వాఙ్మయోద్ధారకుడు నేదునూరి గంగాధరం 53వ వర్ధంతి సందర్భంగా నన్నయ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ తరపట్ల సత్యనారాయణ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగాధరం రాసినవాటిలో చాలావరకు తస్కరణకు గుఉరయ్యాయని, ముద్రణకు నోచుకోని గ్రంథాలు చాలా ఉన్నాయని తెలిపారు. వాటిని ముద్రించి అందించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనికి విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, అప్పుడే గంగాధరం సేకరించిన జానపద విజ్ఞానం సమాజానికి చేరుతుందని, సరికొత్త పరిశోధనలకు ఉపకరిస్తుందని చెప్పారు. జులైలో ఆయన జయంతి సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా గంగాధరం పేరు మీదుగా జానపద విజ్ఞాన వేడుకలు జరపాలని విజ్ఞప్తి చేసారు. నేదునూరి గంగాధరం జీవితాన్ని, తమ జీతాన్ని జానపద విజ్ఞాన సేకరణకు, పరిశోధనకు వినియోగించారని గుర్తు చేశారు. కందుకూరి, గురజాడ, మానవల్లి, పురిపండా, దేవేంద్ర సత్యార్థి, రామానంద చటర్జీ వంటి ప్రముఖులెందరో గంగాధరంను జానపద బ్రహ్మగా ప్రస్తుతించిన విషయాన్ని గుర్తు చేశారు. గంగాధరం గ్రంథాలయంలో అముద్రితంగా ఉన్న గ్రంథాల్లో చాలా వరకు తస్కరణకు, కొంతమంది ముద్రిస్తామని తీసుకుపోగా మిగిలిన వాటిలో ముఖ్యంగా ముద్రించవలసినవి 'జానపద కళాఖండ స్వరూపం పేరుతో 38 పేజీలు, మంగళహారతులు పేరుతో 290 పేజీలు, స్త్రీల వేడుకల పాటల పేరుతో 287 పేజీలు, కలాప కల్పవల్లి పేరుతో 57 పేజీలు, వివిధ కవులు వారి పద్యాలు పేరుతో అసంపూర్ణంగా మిగిలినవి ఉన్నాయన్నారు. గంగాధరం అముద్రిత రచనలపై ప్రత్యేక ప్రణాళికతో దశలవారీగా ముద్రించాలని భావిస్తున్నట్టు తెలిపారు.



గంగాధరంకు నివాళి అర్పిస్తున్న డాక్టర్ తరపట్ల సత్యనారాయణ

తంటికొండ ఆలయ చైర్మన్ రాజీనామా, విరమణ

ప్రజాశక్తి-గోకవరం

తంటికొండ దేవస్థానంలో పరకామణి హుండీ విషయంలో జరిగిన అవకతవకలను గుర్తించి తగు చర్యలు తీసుకోకపోవడంపై రాజీనామా చేస్తున్నట్టు దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి రాంబాబు అన్నారు. శనివారం తంటికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫిబ్రవరి 25న హుండీలో అవకతవకలు జరిగాయని, ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకురాకుండా దాచే ప్రయత్నం చేశారని చెప్పారు. బాధ్యులపై చర్యలు తీసుకోకుండా మౌనవహిస్తున్నారని దేవస్థానం ఇఒ ఆర్‌బి.చందనను నిలదీశామన్నారు. ఈ విషయమై ఆమె సరైన సమాధానం చెప్పకపోవడంతో ట్రస్ట్ బోర్డు కార్యదర్శి, దేవస్థానం అభివద్ధి కమిటీ చైర్మన్ పదవికి తాను రాజీనామా చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. పది రోజుల్లో దేవాదాయ డిప్యూటీ కమిషనర్‌ను తంటికొండ తీసుకువచ్చి విచారణ చేపడతామని, అప్పటివరకు రాజీనామాను ఉపసంహరించుకోవాలని పాలకవర్గం సభ్యులు కోరడంతో తాత్కాలికంగా ఈ వివాదానికి తెర పడింది. పది రోజుల్లో ఈ వివాదాన్ని పరిష్కరించకపోతే తాను రాజీనామా చేస్తానని బదిరెడ్డి స్పష్టం చేశారు.

సంఘం బలోపేతం అవసరం

ప్రజాశక్తి-చాగల్లు

సంఘం బలోపేతంతో సమస్యల పరిష్కారం సాధ్యమని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు డి.నాగేశ్వరరావు అన్నారు. శనివారం చాగల్లులోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రీడింగ్ భవనంలో రిటైర్డ్ ఎంఇఒ కెఎస్ఎన్.మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సంఘం సభ్యుల పుట్టిన రోజు వేడుకలను కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సభ్యుల జీతాల ఖాతాకి ఆధార్ అనుసంధానం తదితర అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు డేగల నాగేశ్వరరావు, కోశాధికారి ఆత్కూరి రామారావు, పి.అనిల్ కుమార్, వి.గంగాధర్, బి.వెంకటరత్నం జి.డేనియల్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలో పెరుగుతున్న మానవతావాదం

ప్రజాశక్తి-కడియం

ప్రపంచవ్యాప్తంగా ప్రజలు మూఢత్వాన్ని వదిలి మానవతావాదం వైపు మళుతున్నారని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ దేవరాజు మహారాజు అన్నారు. ఆయన శనివారం కడియం పల్ల వెంకన్న నర్సరీని తన సతీమణి కష్ణ కుమారితో కలిసి సందర్శించారు. నర్సరీ రైతు పల్ల గణపతి ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవరాజు నర్సరీలో వివిధ రకాల మొక్కలు చూసి అబ్బురపడ్డారు. ఇలాంటి మొక్కల నర్సరీలు దేశానికి, పర్యావరణానికి ఎంతో అవసరం అన్నారు. ప్రముఖ న్యాయవాది తోరాటి వసంతరావు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిలుకూరి శ్రీనివాసరావు, ప్రముఖ కవి డాక్టర్ బిహెచ్‌వి.రమాదేవి, ఎల్.శ్రీనివాసరాజు వారి వెంట ఉన్నారు.

వేతనాలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-గోపాలపురం

తమకు వేతన బకాయిలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని గోపాలపురం బిసి వెల్ఫేర్ గురుకుల పాఠశాల ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కోరారు. శనివారం సిబ్బంది పలు సమస్యలపై ప్రిన్సిపల్ ఎంఎస్.సాయినాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన స్వీపింగ్, శానిటేషన్, కుకింగ్, ఆఫీస్ కార్యకలాపాలకు సంబంధించిన విధులను నిర్వహిస్తున్నామని తెలిపారు. నాలుగు నెలల నుండి జీతాల్లేక, కుటుంబ పోషణకు కావాల్సిన నిత్యావసర సరుకులు కొనలేక నిస్సహాయక స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు లేకపోవడంతో కుటుంబ పోషణకు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అప్పులు చేసుకుని కుటుంబ పోషణ, ఉద్యోగ బాధ్యత నిర్వర్తిస్తున్నామని తెలిపారు. తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

13న మానవత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-తాళపూడి

ఈ నెల 13న మానవత సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామని మానవత గౌరవాధ్యక్షులు సింహాద్రి జనార్ధన్ రావు తెలిపారు. మండల కేంద్రమైన తాళ్లపూడిలోని సొలస సత్యనారాయణ దమయంతి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించనున్న ఈ వైద్య శిబిరంలో ఏలూరు ఆశ్రమ్ ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ప్రజలకు వైద్య శిబిరం విషయం తెలియజేసేలా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సంస్థ మండల శాఖ అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్థోపెడిక్, ఇఎన్‌టి, కంటి పరీక్షలు, ఊపిరితిత్తులు, చర్మవ్యాధులు, గైనిక్ జనరల్ ఏడు విభాగాల్లో వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ఇసిజి పరీక్షలు కూడా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ వి.చంద్రయ్య, కోశాధికారి సిహెచ్.ఆంజనేయులు ఇసి సభ్యుడు సనపల రాజశేఖర్, పూర్వపు అధ్యక్షులు అప్పన చంద్రధర గుప్తా తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఉద్యోగిని వేధిస్తున్న ఇద్దరిపై నిర్భయ కేసు

ప్రజాశక్తి - అంబాజీపేట

మహిళా ఉద్యోగి విధులకు ఆటంకం కలిగిస్తూ మానసికంగా వేధింపులకు గురిచేస్తున్న కె.పెదపూడి గ్రామ వార్డు సభ్యుడు, మాజీ సర్పంచ్ బీర రాజారావుపై నిర్భయ కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎ.చైతన్యకుమార్ గురువారం తెలిపారు. గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్‌ను వార్డు సభ్యుడు రాజారావు చెప్పిన ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలంటూ వేధిస్తున్నాడని ఎంఎల్‌హెచ్‌పి (మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్) పి.శ్రావణి ఫిర్యాదు చేసిందన్నారు. శ్రావణి ఇచ్చిన ఫిర్యాదులో రాజారావుపై నిర్భయ కేసు నమోదు చేశామని అతడిని ప్రోత్సహిస్తున్న ముక్కామల పిహెచ్‌సి హెల్త్ సూపర్‌వైజర్ ఎస్.మధుబాబుపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. ఆమె జిల్లా కలెక్టర్, హెల్త్ రీజినల్ డైరెక్టర్, డిఎం అండ్ హెచ్ఒలకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారని చెప్పారు. వెబ్ న్యూస్ ఇవ్వండి

భార్యతో గొడవ పడి భర్త ఆత్మహత్య

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

భార్యతో గొడవపడిన వ్యక్తి ఉరివేసుకుని మృతి చెందారు. ఉండ్రాజవరం ఎస్ఐ కె రామారావు తెలిపిన వివరాల ప్రకారం పాలంగి గ్రామానికి చెందిన నాగులపల్లి సత్యనారాయణ (38) పెయింటింగ్ పని చేస్తారు. ఇతను మద్యం తాగి తరచూ భార్యతో గొడవ పడేవారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మద్యం తాగి వచ్చిన భర్తతో గొడవ పడిన భార్య తన ఇద్దరు కుమార్తెలను తీసుకొని పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన సత్యనారాయణ అధికంగా మద్యం తాగి, ఉరివేసుకుని మరణించినట్లు ఎస్ఐ తెలిపారు. శనివారం ఉదయం ఎంతసేపటికి తలుపులు తెరుచుకోకపోవడంతో అనుమానం వచ్చిన స్థానికులు తలుపులు తెరిచి చూడగా సత్యనారాయణ ఉరివేసుకుని మరణించినట్టు, మృతుని తండ్రి నరసింహమూర్తి ఫిర్యాదు పై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి -కరప

సాదా శ్రీను (ఫైల్)

గురజానపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఆచూకీ లభ్యం కాకపోవడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎస్.రామ కృష్ణ తెలిపారు. గురజానపల్లి గ్రామానికి చెందిన సాదా చిన్నబ్బాయి రెండో కుమారుడు అయిన సాదా శ్రీను వయసు 32ఏళ్లు, ఇంకా వివాహం కాలేదు, మతి స్థిమితంలేక పోవడంతో జనవరి 16వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు భోజనం చేసిన తర్వాత ఇంటి నుండి బయటకు వెళ్లాడని, తర్వాత తిరిగి రాలేదని అప్పటినుండి అతని తల్లిదండ్రులు వెతికినారని, కానీ అతని ఆచూకీ లభించక తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ రామకృష్ణ తెలిపారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపిపి కారే శ్రీనివాస్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

మండల ప్రజా పరిషత్ నిధుల నుండి నాగులపల్లిలో పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు ఆదేశాల మేరకు పలు అభివృద్ధి పనులకు ఎంపిపి కారే సుధా శ్రీనివాస్ శంకుస్థాపనలు చేశారు. నాగులపల్లి పంచాయతీ పరిధిలో రూ.5.25 లక్షలతో మూడు గ్రావెల్ రోడ్లు, నాలుగు లక్షలతో సీసీ రోడ్లు, ఏడు లక్షల వ్యయంతో సిసి రోడ్లు, సచివాలయ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపిపి చెట్టు బత్తిన సురేష్ కుమార్, మాజీ ఎంపిపి అప్పిరెడ్డి భావనారాయణరెడ్డి, మండల వైసిపి అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, సొసైటీ అధ్యక్షుడు అబ్బిరెడ్డి రాము, ఎంపిటిసి సుభాషిని, దావీదు, కటారి చంటిబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలే లక్ష్యం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత మాత్రమే ప్రాతిపదిక అని సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అన్నారు. స్థానిక 27వ డివిజన్‌లోని వివేకానందవీధి, పైడావారివీధి, పూసలవారి వీధి ప్రాంతాల్లో ఎమ్మెల్యే ద్వారంపూడి శనివారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని వివరించారు

కాండ్రకోటలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

కాండ్రకోట జడ్‌పి ఉన్నత పాఠశాలలో శనివారం మెడికవర్ ఆసుపత్రి డాక్టర్ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 200 మందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, సర్పంచ్ మాకిరెడ్డి శ్రీనివాస్, ఎంపీటీసీ జాగు వీరభద్రరావు, సొసైటీ ప్రెసిడెంట్ పళ్ళ గంగారావు, ఉప సర్పంచ్ జోకా నానాజీ, గవరసాన రాజశేఖర్ పాల్గొన్నారు.

సిపిఆర్‌తో గుండెపోటుకు చెక్

ప్రజాశక్తి - గండేపల్లి, జగ్గంపేట

కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్ ప్లాజాలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా రోడ్డు ప్రమాదాలలో గాని, ఎవరైనా గుండెపోటుకు గురయినా చేయవలని అత్యవసర చికిత్స (సిపిఆర్) గురించి టోల్ ప్లాజా యాజమాన్యం ప్రత్తిపాడు గ్రామానికి చెందిన రిటైర్డ్ గవర్నమెంట్ సివిల్ సర్జన్ డాక్టర్ ఎవి రమణతో టోల్ ప్లాజాలో ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం సభ్యులు, ప్లాజా సిబ్బందికి శిక్షణ ఇప్పించారు. డాక్టర్ రమణ సిపిఆర్‌పై వివరించారు. టోల్ మేనేజర్ కృష్ణ చైతన్య, అకౌంటెంట్ రాజశేఖర్, ప్లాజా మేనేజర్ కరీముల్లా, ఐఎంటి మేనేజర్ సుబ్బారావు, ఐఎంటి అధికారి ధనకుమార్, తదితరులు పాల్గొన్నారు.

సమరానికి సమాయత్తం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యోగ సంఘాలు సమరశంఖ పూరించాయి. ఉద్యమ కార్యాచరణలో వామపక్ష పార్టీలు మద్దతు తెలుపటంతో పాటు ప్రత్యక్షంగా పాల్గొనటంతో ఆందోళనలు మరింత ఊపందుకున్నాయి. ఉద్యోగుల పిఎఫ్‌కు నష్టం చేకూర్చే సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఇతర డిమాండ్లపై జరుగుతున్న ఆందోళనలో పార్టీల కతీతంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు భాగస్వాములు అవుతున్నారు. ఓ వైపు ఎంఎల్‌సి ఎన్నికలు, మరో వైపు ఉద్యోగుల ఆందోళనలు నేపథ్యంలో అధికార పార్టీ అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో చుక్కెదురు తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మహిళా దినోత్సవం పురస్కరించుకుని అధికార యంత్రాంగం నిర్వహించిన వేడుకలు ఆహ్వానించదగినవే కానీ మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో శ్రామిక మహిళా సమన్వయ కమిటీ, ఐద్వా, యుటిఎఫ్ సంఘాలు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని పాలకుల విధానాలపై నిప్పులు చెరిగారు. ఇప్పటికైనా పునరాలోచించుకోకపోతే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధమని హెచ్చరించారు.

ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం

పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల కావటంతో ఉపాధ్యాయులు విద్యార్థు లను పరీక్షలకు సంసిద్ధం చేస్తున్నారు. వారాంతంలో ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రారంభించారు. ప్రీ ఫైనల్ పూర్తయినప్పటికీ నెలాఖరు వరకూ స్లిప్ టెస్టులు నిర్వహించేలా 'టాప్' అనే యాక్షన్ ప్లాన్‌ను విద్యాశాఖ అమలు చేస్తోంది. వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. ఈ పరీక్ష విద్యార్థులకు పబ్లిక్ తరహాలో మొత్తం సిలబస్‌పై ఉంటుంది. కరోనా వైరస్ విజృంభణ ఫలితంగా అమలు చేసిన లాక్‌డౌన్ నేపథ్యంలో గత ఏడాది ఫలితాలలో జిల్లా వెనుకబడిన విషయం విదితమే. ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించటమే లక్ష్యంగా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు కసరత్తు చేపట్టి విద్యార్థులను ప్రోత్సహి స్తున్నారు. పదో తరగతి మినహా ఇతర పాఠశాల విద్యార్థులకు ఎస్ఎ-4 పరీక్షలను నిర్వహిస్తున్నారు. మరో వైపు ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు పూర్తయ్యాయి. దీంతో విద్యార్థులను ఫైనల్ పరీక్షలకు సిద్ధం చేసేలా ప్రభుత్వ, ప్రభుత్వేతర యాజమాన్యాలు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాయి. ఈ ఏడాది జిల్లాకు ఉత్తమ ఫలితాలు సాధిస్తామనే ఆశాభావం వారిలో వ్యక్తమవుతోంది.

ఉమ్మడి జిల్లాలో ఫ్లూ పంజా

ఉమ్మడి జిల్లాలో ఫ్లూ పంజా విసరటంతో జిల్లా కేంద్రాలలోని ప్రభుత్వ ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. ఓపీ ఒక్కసారిగా 40శాతం పెరిగినట్లు సమాచారం. అత్యధిక మందిని తీవ్రమైన దగ్గు, జలుబు, జ్వరం, గొంతు నొప్పి వంటి సమస్యలు వేధిస్తున్నాయి. సీజన్ మారే సమయంలో ఈ తరహా వైరస్‌లు వ్యాప్తిచెందడం సర్వ సాధారణమైనప్పటికీ వైరస్ బారినపడిన వారిలో లక్షణాలు రెండు, మూడు రోజుల్లో తగ్గిపోతుంటాయి. అతికొద్ది మందిలో మాత్రమే ఐదారు రోజులు ఉంటాయి. కానీ, కొద్దిరోజులుగా వ్యాప్తి చెందుతున్న ఫ్లూ వైరస్ బాధితుల్లో లక్షణాలు వారాలు గడుస్తున్నా తగ్గడం లేదు. కనీసం పది రోజుల నుంచి మూడు, నాలుగు వారాలు వరకు ఉంటు న్నాయి. దీనిపై క్షుణ్ణంగా అధ్యయనం చేసిన ఐసీఎంఆర్ హెచ్ 3 ఎన్2 వైరస్‌గా నిర్ధారించింది. సాధారణ ఫ్లూ వైరస్‌లతో పోలిస్తే ఇది బలంగా ఉండడం, కోవిడ్, ఇతర కారణాల వల్ల ప్రజల్లో వ్యాధి నిరోధక శక్తి కొంత వరకు తగ్గడం వల్ల దీని ప్రభావం అధికంగా వుంటోందని ప్రకటించింది. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడంతో బయట పడేందుకు అవకాశాలున్నాయి. ఊపిరితిత్తులు, శ్వాస కోస సమస్యలు ఉన్నవారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

అరటి రైతుకు ఊరట

అరటి రైతుకు ధరలు ఆశాజకంగా ఉండటంతో కొంత ఊరట లభించింది. కొవిడ్ విజృంభణ, అనంతరం గోదావరి వరదలు, గత కొంతకాలంగా ధరలు లేకపోవటంతో రైతులు పూర్తిగా నష్టపోయారు. హైదరాబాద్, నిజామాబాద్, మహారాష్ట్ర, బీహార్, ఒడిశా, ముంబయి, రాయపూర్ తదితర ప్రాంతాలలో అరటి దిగుబడులు లేకపోవటంతో ఉభయ గోదావరి, కోనసీమ జిల్లాల అరటికి డిమాండ్ పెరిగింది. గత నాలుగు నెలల క్రితం లోడు రూ.1000 మించి ధర పలుకపోగా తాజాగా వివాహ శుభకార్యాల వల్ల లోడు రూ.1200 నుంచి రూ.2000కు చేరింది. ఈ ధరలు మరో నెల రోజులపాటు ఉంటాయని వ్యాపారులు చెబుతూండటంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

స్త్రీల ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలి

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాలలో డిజిటల్ అవగాహన, స్త్రీలు ఋతుక్రమ పరిశుద్ధత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. సదస్సులో రాజానగరం జి.ఎస్.ఎల్. హాస్పిటల్ నుంచి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వై. అన్నపూర్ణ, డాక్టర్ అపర్ణ చౌదరి ముఖ్య అతిథులుగా ప్రసంగించారు. స్త్రీలు నెలసరిలో వచ్చే సమస్యలు తీసుకోవా ల్సిన జాగ్రత్త లపై, ఆ సమయంలో వచ్చే మార్పులు ఆరోగ్య సమస్యలపై సవివరంగా వివరించారు. అదే విధంగా స్త్రీలపై సమాజంలో జరుగుతున్న వివిధ రకాలైన అఘాయిత్యాలను రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న సంస్క రణలు, నూతన ఆవిష్కరణలు దిశ, రక్షక్, హిమ్మత్ మొదలైన డిజిటల్ యాప్‌లు, వాటి ప్రయోజనాలను వివరించారు. అనంతరం ముఖ్య అతిథు లను ఆదిత్య యాజమాన్యం తరపున దుశ్శాలువా, జ్ఞాపికను అందించి సత్కరించారు. కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఆదిత్యలో పీపుల్స్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం

పీపుల్‌స ఎడ్యుకేషన్ అవగాహన సదస్సులో మాట్లాడుతున్నకెవిపిఎస్ ప్రతినిధి

ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో పీపుల్స్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం'పై కె.వి.ఐ.సి ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆదిరెడ్డి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెవిఐసి నోడల్ ఆఫీసర్ డి. సుబ్రహ్మణ్యం, డి.ఐ.సి ఇన్నోవేషన్ ప్రమోటర్ పి.బి.ఎస్ దొర, ఎం..సత్యనారాయణ ప్రసంగించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూడక భవి ష్యత్‌లో ఉద్యోగాలు ఇచ్చే స్థాయిలో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, దాని కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. దానిలో భాగంగా పిఎంఇజిపి పథకం ద్వారా ప్రభుత్వం అందించే సహకారాన్ని అంది పుచ్చుకోవాలన్నారు. దానికి కెవిఐసి పూర్తి సహకారాన్ని అందిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో డీన్ పి. రవి కుమార్, ఇ.సి.ఇ విభాగాధిపతి జి. రామకృష్ణ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ జగదీష్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు

డేటా ఎనలిటిక్స్‌లో ఉద్యోగ అవకాశాలు

బిడి, ప్లేసెమెంట్ విధాల్ ఇంటర్నేషనల్ దుబాయ్ సౌజన్యంతో ఆదిత్య కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో డేటా ఎనలిటిక్స్‌లో ఉద్యోగ అవకాశాలు అనే అంశంపై ఒక రోజు శిక్షణా తరగతిలో కంపెనీ ప్రతినిధులు అర్ఫాస్, సంతోష్ రెడ్డిలు ప్రసంగించారు. నవీన యుగంలో సమాచార సేకరణ, ఉపయోగాలు, త్వరిత సమాచార విశ్లేషణ సంస్థకు ఏ విధంగా ఉపయోగకరంగా ఉంటుంది అనే అంశాలను సోదాహరణంగా వివరించారు. ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ తరగతులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీన్ అకడమిక్స్ ఎస్.రమాశ్రీ, విభాగాధిపతి ఎ.వానతి, ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల 3వ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చదువుతున్న 180 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రాబోయే వేసవి దష్ట్యా జిల్లా ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడంతో పాటు తాగునీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మండల స్థాయి అధికారులను ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని చిందాడగరువు గ్రామంలో పర్యటించి వేసవి కార్యాచరణ ప్రణాళికల అమలు, ఓవర్ హెడ్ ట్యాంకుల పరిశుభ్రత లో భాగంగా ఆయన గ్రామాల్లో సురక్షిత తాగునీటి పథకాలను తనిఖీ చేస్తామన్నారు. జిల్లా పరిధిలోని సిపిడబ్ల్యుఎస్ తదితర తాగునీటి సరఫరా పథకాలు స్థితిగతులను ముందుగానే పరిశీలించి వేసవిలో ఎటువంటి తాగునీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తుగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపుకోవడం, పైప్ లైన్ స్థితిగతులను అంచనా వేసి అవసరమైతే రిపేర్లు చేయించు కోవడం నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేటట్లు జనరేటర్ ఏర్పాటు, చిట్ట చివరి గ్రామాలకు ట్యాంకర్లు ద్వారా నీటి సరఫరా చేపట్టడం వంటి వాటిపై దష్టి సారించాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులను పక్షం రోజులకు ఒకసారి పరిశుభ్రం చేయాలన్నారు. పరిశుభ్రతపై మండల గ్రామ స్థాయి అధికారులకు సిబ్బందికి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.

ఓవర్ హెడ్ ట్యాంక్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

కార్యక్రమంలో తహశీల్దార్ పి.శ్రీ పల్లవి, జలవనుల శాఖ ఎఇ ఎం.రహమాన్, గ్రామ సర్పంచ్ పి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి విజయమే లక్ష్యంగా పనిచేస్తా

పార్టీ మహిళా వింగ్ రీజనల్ కో ఆర్డినేటర్ జమ్మలమడక నాగమణి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

జమ్మలమడక నాగమణి

రానున్న ఎన్నికల్లో వైసిపి విజయమే లక్ష్యంగా పనిచేస్తానని వైసిపి మహిళా వింగ్ రీజనల్ కో ఆర్డినేటర్ జమ్మలమడక నాగమణి తెలిపారు. పార్టీ పదవుల విస్తరణలో భాగంగా జమ్మలమడక నాగమణి కు రీజనల్ కో ఆర్డినేటర్ పదవి భాధ్యతలు కేంద్ర కార్యాలయం ప్రకటించిన నేపథ్యంలో శనివారం రూరల్ నియోజకవర్గంలో గైగోలపాడులోని ఆమె స్వగృహంలో పాత్రికేయుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సామాన్య కార్యకర్తగా ప్రారంభించిన తనను గుర్తించి వైసిపి మహిళా వింగ్ 5 జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ నియమించటంపై సిఎం జగన్, రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబుకు, స్టేట్ రీజనల్ ఇన్ఛార్జ్ మిధున్ రెడ్డికు, పార్టీ సీనియర్ నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డికు, వైవి సుబ్బారెడ్డికు కతజ్ఞతలు తెలిపారు. ఇంత మంది మహిళలు అండగా ఉన్న పార్టీలో తనకు ఒక సముచితమైన పదవి ఇవ్వటం ఆనందంగా ఉందన్నారు. రానున్న కాలంలో తన రీజనల్ పరిధిలో ప్రతీ నియోజకవర్గంలో పర్యటించి ఆ ప్రాంతల నాయకులతో కలిసి మహిళలను మరింత చైతన్య పరుస్తానని అన్నారు. పార్టీ అధిష్టానం, సూచనలు, స్థానిక నాయకులు సమన్వయంతో పార్టి మరింత బలోపేతం చేయటానికి కృషి చేస్తానని జమ్మలమడక ఈ సందర్భంగా తెలిపారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జెఎన్‌టియుకె ప్రొఫెసర్ కరుణ

క్రమశిక్షణతో ఉత్తమ విద్య

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జెఎన్‌టియు ప్రొఫెసర్ కరుణ సూచించారు. కాకినాడ శాంతినగర్ భాష్యం విద్యాసంస్థ వార్షికోత్స వేడుకలు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి భాష్యం విద్యాసంస్థల జోనల్ ఇన్ఛార్జి గోవిందరాజు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా జెఎన్‌టియు ప్రొఫెసర్ కరుణ పాల్గొని మాట్లాడారు. పదవ తరగతి పరీక్షలు ఇంటర్ పరీక్షలకు విద్యార్థులను పూర్తి సన్నద్ధతతో పంపించాలని అన్నారు.విద్యార్థులు భయపడ కుండా పరీక్షలు రాసి ఉత్తమ ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశేఖర్, కల్యాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గృహ సారథి దొరబాబుకు పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

దొరబాబును పరామర్శిస్తున్న చైర్‌పర్సన్ దుర్గారాణి

ఇటీవల ప్రమాదవశాత్తు కాలికి గాయమై శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటున్న 20వ వార్డు గృహ సారథి సేనాపతి దొరబాబును మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి శనివారం పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమె వెంట కాలనీ కార్యకర్తలు పేరూరి మాధవి, గనిపే భూషణం, గృహ సారథులు కొమ్మోజు నాగేశ్వరరావు, పర్రి రమణ, ఇందుగుమిల్లి ప్రసాద్ ఉన్నారు.

గృహ నిర్మాణానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రాజోలు

రూ.10 వేలు సాయం అందిస్తున్న దృశ్యం

గృహ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయాన్ని ఫ్యూచర్ ఇండియా ఫౌండేషన్ శనివారం అందజేసింది. ప్రతి నెలా మొదటి వారం 38 కుటుం బాలకు రాజోలు నియోజ కవర్గం, పి.గన్నవరం నియోజకవర్గాల్లో నిత్యావసర సరుకులు పంపిణీ చేయ డంలో భాగంగా రాజోలు మండలం పొన్నమండ గ్రామానికి చెందిన తాడి కృష్ణవేణి అసంపూర్తిగా ఉన్న ఇల్లు నిర్మాణానికి అవసరమైన రూ.10వేల ఆర్థిక సహాయాన్ని సంస్థ ఫౌండర్, చైర్మన్ సరెళ్ళ సతీష్ సావిత్రి శనివారం అందజేశారు. కార్యక్రమంలో రాజశేఖర్, శివకుమార్, దుర్గాప్రసాద్, రాంబాబు, అన్సారీ, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. నిరంతరం ఫ్యూచర్ ఇండియా సంస్థ సేవలు కొనసాగుతాయని చైర్మన్ తెలిపారు.

పలు అంశాలపై శిక్షణ

ప్రజాశక్తి-రావులపాలెం

శ్రమ స్వచ్ఛంద సంస్థ, మై ఛాయిస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పౌర సంస్థ నందు బాలల అక్రమ రవాణా నియంత్రణ తదితర అంశాలపై స్టేక్ హోల్డర్లకు ఒక రోజు శిక్షణ తరగతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మై ఛాయిస్ ఫౌండేషన్ ఆంధ్ర, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ క్రాంతి అహారాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల అక్రమ రవాణా నియంత్రణ, బాల్య వివాహాలు, బాలికలపై జరుగుతున్న లైంగికదాడులు, బాల కార్మిక వ్యవస్థ తదితర అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు కుడిపూడి శ్రీనివాస్, సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఎస్ఐ ప్రేమ్ కుమార్, మహిళా పోలీస్ లు మణికుమారి, శ్రమ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ జి.శేషగిరిరావు, సంస్థ ప్రతినిధి కోనాల అంబేద్కర్, బి.ఈశ్వరి, కోనాల రాజు, కొత్తపేట నియోజవర్గ ప్రజా ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

అధికారులతో చర్చిస్తున్న ముఖ్యమంత్రి రంగస్వామి, హెూం మంత్రి నమశ్శివాయం

13న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న ప్రభుత్వం

ప్రజాశక్తి - యానాం

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ఎన్డీఏ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామి 13వ తేదీన పుదుచ్చేరి వార్షిక బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా శనివారం మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి పుదుచ్చేరి హెూంమంత్రి నమశ్శివాయం, మంత్రులు కె.లక్ష్మీనారాయణ, సాయి శర్వనన్,చంద్ర ప్రియాంక, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ అశోక్ ఫోటోకి పాలాభిషేకం

ఎంఎల్ఎ అశోక్ ఫోటోకి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

యానాం నియోజకవర్గానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు కాకినాడ నుండి పుదుచ్చేరి వరకు పొడిగించడంతో స్థానిక పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద గొల్లపల్లి అభిమానులు కార్యకర్తలు శనివారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీను అశోక్ ఫోటోకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యానాం, పరిసర ప్రాంత ప్రజల ఎన్నో సంవత్సరాల కల నెరవేరిందని, విద్యార్థులు, ఉద్యోగులు, పుదుచ్చేరికి వెళ్లే ప్రయాణికులు చెంగ ల్పట్టులో దిగి అక్కడినుండి మళ్లీ పుదుచ్చేరికి బస్సు మార్గంలో వెళ్లేవారని కానీ ఇప్పుడు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కషితో ప్రయాణం సులభం అవుతుందని తెలిపారు. ఈ విజయానికి కషి చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వం, గవర్నర్ తమిళ్ సై,స్పీకర్ ఎంబాలం సెల్వం, ముఖ్యమంత్రి రంగస్వామి, కేంద్రరైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

స్మశానంలో లైట్లు ఏర్పాటు

ప్రజాశక్తి కథనంపై స్పందన

కురసం పేట స్మశానంలో వెలుగుతున్న లైట్లు

యానాం కురసంపేట స్మశాన వాటికలో లైట్లు వెలగడం లేదని స్థానికులు కోరగా గత నెల ఫిబ్రవరి 28న ప్రజాశక్తి కథనంపై అధికారులు స్పందించారు. ఈ మేరకు విద్యుత్ శాఖ అధికారులు స్మశానంలో లైట్లు ఏర్పాటు చేశారు.సమస్యపై అధికారులు స్పందించి లైట్లు ఏర్పాటు చేసినందుకు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

జగన్ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం

ప్రజాశక్తి కాకినాడరూరల్

ఒక్కచాన్స్ ఇస్తే రాష్ట్రాన్ని అభివద్ధి చేస్తానని మాయమాటలతో అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చేశారని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి విమర్శించారు. కాకినాడ రూరల్ మండల పరిధిలో తూరంగి గ్రామంలోని మహాలక్ష్మినగర్‌లో శనివారం ఇంటింటికీ మీ అనంతలక్ష్మితో పాటు ఇదేం కర్మ మన రాష్ట్రానికి నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో నేతలు యాసలపు కన్నబాబు, మిరపల సూర్యప్రకాష్, మాల్లాడి రామచంద్ర రావు,మల్లాడి నూకరాజు, కర్రి జాన్ ప్రసాద్, ఓలేటి దేవ కుమార్ పాల్గొన్నారు.

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది

నేను, చిమ్మా జయరాజు, తండ్రి: చిమ్మా రాజు, ఇంటి నెం: 3-124, రథంశాల సెంటర్, సూర్యారావుపాలెం, ఉండ్రాజవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, పిన్: 534156 అను నా పేరున ఉన్న **పాస్‌పోర్ట్ నం. V4401899** రు గలది ఒరిజినల్ సూర్యారావుపాలెంలో ఇల్లు శుభ్రం చేయుచుండగా పోయినది. దొరికిన వారు పై అడ్రస్‌కు తెలియజేయగలరు.

చిమ్మా జయరాజు
తండ్రి చిమ్మా రాజు, ఇంటి నెం: 3-124, రథంశాల సెంటర్, సూర్యారావుపాలెం, ఉండ్రాజవరం మండలం, తూ॥గో॥జిల్లా, పిన్: 534 156. సెల్: 98664 67323

బహిరంగ ప్రకటన

మహారాజశ్రీ గౌరవనీయులైన స్పెషల్ ఆఫీసర్ ఫర్ టెనెన్సీ కేసుల కోర్టు మరియు జూనియర్ సివిల్ జడ్జి, ప్రత్తిపాడు

A.T.C.No. 5/2019

బిట్వీన్:
రాసంశెట్టి వీరవెంకట రమణ, తండ్రి: వెంకట్రావు, పోతులూరు గ్రామం, ప్రత్తిపాడు మండలం, కాకినాడ జిల్లా. **...పిటీషనరు**

మరియు

గొర్ల అప్పారావు, తండ్రి: ఫకీరు, మూలపేట గ్రామం, యు.కొత్తపల్లి మండలం, కాకినాడ జిల్లా. **...రెస్పాండెంటు**

పిటీషనరు అయిన రాసంశెట్టి వీరవెంకట రమణ రెస్పాండెంటు అయిన గొర్ల అప్పారావు పై పైకోర్టులో ఎ.టి.సి.5/2019గా కేసును దాఖలు చేసినారు. పై నెంబరు కేసులో కోర్టు వారి నుండి ఎన్నిసార్లు గొర్ల అప్పారావు (రెస్పాండెంటు) గార్కి నోటీసులు, సమన్లు పంపినా తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నారు. ఎ.టి.సి.5/2019 కేసును కోర్టు వారు **ది.15-03-2023వ తేదీనాటికి రెస్పాండెంటు హాజరుకై వాయిదా వేసినారు.** కావున ది.15-03-2023వ తేదీన రెస్పాండెంటు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు ఉన్న ఎడల కోర్టు వారి ఎదుట తెలియజేసుకోవలెనని, లేని ఎడల పరోక్షమున తీర్మానించబడునని కోర్టు వారి ఆర్డరుపై తెలియజేయడమైనది.

బుగత వెంకట శివన్నారాయణ
అడ్వకేట్, డో.నెం.9-4, ప్రత్తిపాడు.
సెల్: 98490 64436

నోటీసు

మహారాజశ్రీ రాజమహేంద్రవరం 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, రాజమహేంద్రవరం

FDP No. 7/2020
O.S. No. 578/2015

బిట్వీన్:
శ్రీ చేబ్రోలు తాతాచార్యులు
-పిటీషనర్/వాది
మరియు
మొహమ్మద్ అమీరుద్దీన్ షరీఫ్
-రెస్పాండెంట్/ప్రతివాది

పై నెంబర్ పిటిషన్‌లో మీకు కోర్టు ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు బుద్ధిపూర్వకంగా తీసుకొనకుండా నిలువరించుచున్నందున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా ఆర్డర్ వేసినందున పై నెంబరు పిటిషన్‌లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల మీరు **ది. 15-03-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరయి తెలియజేసుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించడమగునని ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

డి.డి.వి.కృష్ణారావు
వై.ప్రకాశరావు, అడ్వకేట్స్
స్థలం: రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
తేది: 12-3-23 తూ॥గో॥జిల్లా

దస్తావేజు పోయినది

నా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, మాధవపట్నం గ్రామం, పోస్టల్ కోలనీ, డో.నెం.1-46బి, రు గల కాపురస్తులు **మేడిశెట్టి శ్రీనివాసు, తండ్రి: వెంకటరావు,** వయస్సు 48 సం॥లు, నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా.., ది.02-01-2023 సం॥రం తేదీన నా క్లయింటు స్థిరాస్థి తాలూకు దస్తావేజులను మరియు లింకు డాక్యుమెంటును తీసుకుని రామేశ్వరం మీదుగా నా క్లయింటు స్వగ్రామము అయిన మాధవపట్నం ఆటోలో వెళ్లుచుండగా సదరు డాక్యుమెంట్లను రామేశ్వరం ఊరిచివరలో చూసుకోగా సదరు ఒరిజినల్ దస్తావేజుల యొక్క మాధవపట్నం గ్రామంకు చెందిన పోస్టల్ కాలనీ సర్వే నెం.28,29 లకు చెందిన 200 చ॥గ॥ ఖాళీ స్థలంకు సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు దస్తావేజు నెం.4489/1992 (ఎస్.ఆర్.ఓ. కాకినాడ) ది.02-01-2023వ సం॥రం తేదీన ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికినా మాకు దొరకలేదు. సదరు దస్తావేజును ఈ రోజు వరకూ వెదికినా దొరకనందున సదరు దస్తావేజును ఉపయోగించి ఎవరు ఏవిధమైన లావాదేవీలు జరిపినను అవి మా క్లయింటును బైండోవర్ చేయజాలవు. మరియు సదరు దస్తావేజు దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు వెంటనే తెలియేయగలరు.

పప్పు పాపిరెడ్డి
అడ్వకేట్, డో.నెం.39-1-2బి, ఆదిలక్ష్మి అపార్టుమెంటు, రంగయ్యనాయుడు వీధి, సూర్యనారాయణపురం, కాకినాడ. సెల్: 91826 05678